మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జనవరి, 2024 సంపుటి 13 , సంచిక 8

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

Happy Bhogi

HAPPY PONGAL




ASBL
LOFT
YOUR WORLD
WITHIN REACH
THE PERFECT DESTINATION FOR YOUR IDEAL LIFESTYLE
20+
IT Parks
6+
Hospitals
8+
International Schools
Sarath City Mall
HITEC CITY
Old Mumbai Highway
TCS
ISB Circle
DLF
IIIT
ISB
Journalist Colony
Q City Road
AIG Hospitals
Raheja Mindspace
Infosys
Microsoft
Gachibowli Circle
IKEA
Q City
Wipro
Wipro Circle
ICICI
Sheraton
Amazon
Inorbit Mall
Durgam Cheruvu
Waverock SEZ
Care Hospital
ISB Road
Outer Ring Road
Continental Hospital
RAIDURGAM
Stories Mall
Keystone International School
Oakridge International School
Khajaguda Circle
Khajaguda Main Road
Trumpet Junction
ORR Exit 1
ASBL Spectra
DPS
Nanakramguda Tollbooth
ASBL Lakeside
Movie Towers
Kokapet Lake
GAR Amazon
Ashoka Liviano
NEOPOLIS
ASBL SPIRE
The Summit
GAR SEZ Tower 13 & 14
Avatar Junction
Golkonda Resorts
Global Edge School
Rockwell International School
Golden Mile Road
Narsingi Circle
Gandipet Lake
ORR Towards Airport
STARTING AT
₹1.76 Cr
5 mins from
ORR, ISB Road & Wipro Circle
10 mins from
Hitec City
15 mins from
Raidurg Metro Station
30 mins from
Airport
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761





మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జనవరి, 2024 సంపుటి 13 , సంచిక 8

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc





అయోధ్య రామమందిరం ఏర్పాట్లు పూర్తి...... 4వ పేజీలో...








తెలంగాణలో టిటిఎ సేవలు జయప్రదం 9వ పేజీలో...




తెలుగు రాష్ట్రాల్లో ఆటా వేడుకలు విజయవంతం 11వ పేజీలో...




శక్తివంతమైన భారత్‌ను నిర్మించడంలో జిటిఎ 8వ పేజీలో...



సంక్రాంతి బరిలో 4... 14వ పేజీలో...

# అయోధ్య రామమందిరం ఏర్పాట్లు పూర్తి

## జనవరి 22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన





విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామ మందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ఉవ్విళ్లూరుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాక్షాత్కరించ బోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో మన తెలుగోళ్ల పాత్ర కూడా ఘనంగా ఉంది. 2024 జనవరి 22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయ-ంమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహుర్తాన విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్ఛస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహూర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం. భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య రీవీ ఇంచుమించు మాత్రం కూడా చెక్కు చెదరదు. అయోధ్య భవ్య రామమందిరం అర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది.

జనవరి 22న శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ.. ఆ తర్వాత గర్భగుడి దగ్గర శ్రీరామ పట్టాభిషేకం జరుపుతారు. ఆపై 48 రోజులపాటు ఆలయంలో మండల పూజలు నిర్వహిస్తారు. రామయ్య ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత ఇచ్చే మొదటి హారతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ అయోధ్య రామాలయాన్ని ఎన్నో విశిష్ఠతలతో నిర్మిస్తున్నారు. ఇంత భారీ ఆలయాన్ని సిమెంటు, స్టీల్ వాడకుండానే నిర్మిస్తున్నారంటే నమ్మడానికే ఆశ్చర్యంగా ఉంది. అయితే ఈ అయోధ్య రామ మందిరాన్ని నగర శైలిలో నిర్మిస్తున్నారు. ఈ నగర శైలిలో నిర్మించే ఆలయ నిర్మాణాల్లో ఇనుము, సిమెంట్ వాడాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. వీటితోపాటు అయోధ్య రామాలయం ప్రత్యేకమైన రాళ్లతో నిర్మితం అవుతోంది. ఆలయ ప్రధాన నిర్మాణానికి ఉపయోగించిన రాయిని రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లోని బన్సీ పహర్‌పూర్ నుంచి తీసుకువచ్చారు.

గులాబీ రంగులో ఉండే ఈ రాయి బలంగా ఉండటమే కాకుండా ఎక్కువ కాలం మన్నిక ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఆ గులాబీ రాయితోనే ప్రధాన ఆలయం మొత్తాన్ని నిర్మించారు. అయితే ఈ రాళ్లకు ఒక గాడిని తయారు చేసి.. ఆ గాడిని మరో రాయితో అమర్చేలా



నిర్మించారు. ఈ క్రమంలోనే రామ మందిరంలో ఉపయోగించే రాళ్లన్నింటినీ సిమెంట్ లేకుండా ఒకదానితో ఒకటి అనుసంధానమయ్యేలా ఏర్పాటు చేశారు.రామాలయ నిర్మాణం గురించి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడారు. ఆలయాన్ని నిర్మించడానికి ముందు పునాదులు తీసేందుకు భూసార పరీక్షలు నిర్వహించామని.. అయితే ఆ ప్రదేశంలో వదులుగా ఉన్న ఇసుక మాత్రమే ఉందని అది పునాదికి ఏమాత్రం అనుకూలమైంది కాదని నిపుణులు తేల్చినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆలయ నిర్మాణ పనులు చేపట్టిన లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ) కంపెనీ, ఐఐటీ ఢిల్లీ, గౌహతి, చెన్నై, రూర్కీ, బాంబే, సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లకు చెందిన నిపుణుల బృందాలు సంయుక్తంగా నేషనల్ జియోఫిజికల్ సర్వే పరిశోధనా సంస్థల టాప్ డైరెక్టర్ల సహాయం కోరాయి. 2020 లో ఆలయ పునాదికి సంబంధించిన అంశంపై నిపుణులు చర్చ జరిపి నిర్ణయం తీసుకున్నారు. అయోధ్యలోని 6 ఎకరాల ఆలయ భూమిలో 14 మీటర్ల లోతు వరకు ఇసుకను తొలగించారు. తర్వాత పునాది కోసం రాళ్లను సిద్ధం చేయడానికి.. ఖాళీ స్థలంలో రోల్డ్ కాంపాక్ట్ కాంక్రీట్ అనే ప్రత్యేక రకమైన కాంక్రీట్ మిశ్రమాన్ని 56 పొరలతో నింపారు.

భూమిలోని తేమ వల్ల ఆలయ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా రక్షణగా గ్రానైట్‌తో 21 అడుగుల ఎత్తైన పునాదిని వేశారు. పునాది కోసం ఇనుము, స్టీలును ఉపయోగించకుండా ఈ ప్రత్యేక కాంక్రీట్ మిశ్రమాన్ని పునాది కోసం ఉపయోగించారు. ప్రధాన ఆలయం నిర్మించడానికి రాజస్థాన్‌లోని భరత్‌పూర్ నుంచి తీసుకువచ్చిన గులాబీ ఇసుకరాయిని వాడారు. ఇక 21 అడుగుల ఎత్తైన ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించడానికి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి తెచ్చిన గ్రానైట్‌ను ఉపయోగించారు. అయోధ్య రామాలయాన్ని నగర శైలిలో నిర్మించడం కారణంగానే ఇనుము, సిమెంట్‌ను వినియోగించాల్సిన అవసరం లేదని ఆలయ అధికారులు వెల్లడించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నేపథ్యంలో దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. అయితే, ఇవాళ్టి నుంచి అయోధ్యలో రామోత్సవాలు స్టార్ట్ **మిగతా...7వ పేజీలో**

From the House of RADHEY

# Hyderabad's Fastest Growing Neighbourhood!

# VELIMELA, KOLLUR

Take The ***Early Investment*** Advantage Today!


Introducing
**Hyderabad's First Kid-venture Homes**
With 1,50,000 Sft Stilt - Amenities

RADHEY skye

**10** Acres | **7** Towers
**DS+23** Floors | **1325 - 2610** Sft
**50,000 sft** Clubhouse

**9513 08 08 08**






Experience Luxury
**4&5 BHK** Villas with
a **Private Backyard**

RAAGA

**28** Acres | **292** Villas
Size: **220-800** Sqyds
Built-up Area: **3,756-6,500** Sft
**50,000 Sft** Luxurious Clubhouse

**9100 76 76 76**

RADHEY GROUP
BUILT ON TRUST

**Email:** info@radheyconstructions.com
**Office Address:** Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.

scan for
offical website

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vourne:13 January: 2024 Issue: 8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# రేవంత్‌కు ఫుల్ మార్కులు...30రోజుల పాలన



తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయాన్ని సాధించి కాంగ్రెస్ తన సర్కార్‌ను ఏర్పాటు చేసింది. వాస్తవానికి తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు ప్రజల్లో ఆదరణ ఉంది. కాని అధికారాన్ని సాధించలేక గత పది సంవత్సరాలుగా దూరంగా ఉంటూ ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఈసారి ఎన్నికల్లో మాత్రం పట్టుదలగా పోరాడి అధికారాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకుంది. ఇందులో కీలకపాత్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిది. పార్టీ గెలిచిన అనంతరం మరో మాట లేకుండానే ఆయనను ముఖ్యమంత్రి అయ్యారు.

డిసెంబరు 7న తెలంగాణ సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టారు. నెల రోజులు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పాలనకు మంచి మార్కులు పడ్డాయి. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే రేవంత్ రెడ్డి పాలనలో మార్పు తెచ్చారని.. అలాగే సెక్రటేరియట్ లో వరుస రివ్యూలు చేస్తున్నారని తెలిపారు. మంత్రులు కూడా తమ శాఖలపై సమీక్షల్లో పాల్గొంటున్నారు. అధికారులు స్వేచ్ఛగా పనులు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ సీఎంగా తీసుకున్న నిర్ణయాలే దీనికి కారణం. అందులో మరీ ముఖ్యమైనది.. గత ప్రభుత్వ హయాంనాటి ప్రగతి భవన్‌ను సద్వినియోగం చేయడం. ప్రతిపక్షంలో ఉండగా ప్రగతి భవన్ పై తీవ్ర విమర్శలు చేసిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక దానిని కూలగొట్టలేదు. ప్రజా పాలనకు వేదికగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా కేటాయించారు. తద్వారా విధ్వంస పాలన అనే భావన రాకుండా చూశారు.

ఇది స్పష్టమైంది. ఇక మంత్రి పదవుల కేటాయింపులోనూ ఎక్కడా విమర్శలకు తావివ్వలేదు. మిగతా 6 పదవుల భర్తీ కూడా సజావుగా పూర్తయితే రేవంత్ సర్కారు పూర్తిస్థాయిలో కొలువుదీరినట్లే.

గతంలో డిప్యూటీ సీఎం అంటే పేరుకే తప్ప.. ఇంకేం ఉండదన్న మార్క్ కూడా పోయింది. బీఆర్ఎస్ టైమ్ లో ఏం చేసినా అంతా సోలోగా అప్పటి సీఎం క్రెడిట్ లో పడిపోయే దన్న విమర్శలున్నాయి. పదేళ్ల తర్వాత కొత్త సర్కార్ పాలనలో అంతా కొత్తగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.





ప్రజా పాలనతో.. కేసీఆర్ సీఎంగా ఉండగా ప్రజా ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రగతి భవన్‌లో అవకాశం ఇవ్వలేదు. రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక తీసుకున్న తొలి నిర్ణయాల్లో ఒకటి.. ప్రగతి భవన్‌లో ప్రజల ఫిర్యాదుల స్వీకరణ. తదనంతరం దీనికి ప్రజా వాణిగా పేరుమార్చారు.

కేసీఆర్ ప్రభుత్వంలో లేనిది.. స్వేచ్ఛ. ఇది మంత్రుల విషయంలో స్పష్టమైపోతోంది. స్వేచ్ఛంగా నిర్ణయాల సంగతి పక్కనపెడితే కనీసం శాఖాపరమైన సమీక్షలు కూడా నిర్వహించలేని స్థితి కేసీఆర్ ప్రభుత్వంలో ఉండేది. అయితే, రేవంత్ సర్కారులో మంత్రులంతా స్వతంత్రంగా వ్యవహరించేందుకు ఛాన్సిచ్చా రు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుపై సమీక్ష సహా అనేక విషయాల్లో

తన నెలరోజుల పాలనను గుర్తు చేస్తూ రేవంత్ స్పెషల్ ట్వీట్ చేశారు. ఈ 30 రోజుల పాలన తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు.'సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చింది. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ.. పాలనను ప్రజలకు చేరువ చేస్తూ.. అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది. పేదల గొంతుక వింటూ.. యువత భవితకు దారులు వేస్తూ.. మహాలక్ష్ములు మన ఆడబిడ్డల మొఖంలో ఆనందాలు చూస్తూ.. రైతుకు భరోసా ఇస్తూ.. సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోంది






4వ పేజీ తరువాయి

అవుతున్నాయి. మార్చి 24 వరకు జరిగే ఈ రామోత్సవాలలో మన దేశానికి చెందిన కళాకారులతో పాటు ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే 35 వేలకు పైగా కళాకారులు పాల్గొనబోతున్నారు. నేటి నుంచి రామ కథా పార్కులో రామకథ స్టార్ట్ అవుతుంది. అలాగే, ఇవాళ్టి నుంచి అయోధ్యలోని సరయూ నది ఒడ్డున హారతి కార్యక్రమం సైతం నిర్వహించనున్నారు. ఈ సమయంలో కళాకారులు తమ కళా ప్రతిభను ప్రదర్శిస్తారు.

**బాలరాముడి విగ్రహ ఎంపిక**

భారీస్థాయిలో అయోధ్యలో నిర్మితమైన రామాలయం గర్భగుడిలో ప్రతిష్ఠించే బాలరాముడి విగ్రహ ఎంపిక ప్రక్రియ పూర్తయింది. రాజస్థాన్, కర్ణాటకకు చెందిన ముగ్గురు శిల్పులు మూడు విగ్రహాలు తయారు చేశారు. మైసూరుకు చెందిన అరుణ్ యోగిరాజ్ తయారు చేసిన 51 అంగుళాల పొడవున్న విగ్రహాన్నే ప్రాణప్రతిష్ఠ కోసం ట్రస్ట్ ఎంపిక చేసిందని 'శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్' ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన తరువాత ప్రధాని మోదీ ఆ విగ్రహానికి పేరు పెట్టనున్నారు. ఆయన ఏ పేరు పెడతారనేది 22న తెలియనుంది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటికే అయోధ్యకు చేరుకున్న కాశీకి చెందిన పండితులు బాలరామునికి ఏ పేరు పెట్టాలనేది శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్ణయిస్తుందని చెప్పారు. విగ్రహానికి నామకరణం చేసే విషయమై ట్రస్టు సభ్యులు శాస్త్ర నిపుణులతో చర్చిస్తున్నారు. అయోధ్యకు తరలివచ్చిన పండితులు ముందుగా రామనగరిలో స్థానిక దేవతలుగా పూజిలందుకుంటున్న దేవతలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ఏదైనా శుభ కార్యం, పూజలు లేదా ఆచారాల నిర్వహణకు స్థానికులు ఇక్కడి దేవతలను పూజిస్తుంటారు.

బిజెపి సీనియర్ నాయకులతోసహా పలువురికి ఆహ్వాన పత్రాలు అందజేశారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సహా కొంతమంది అతిథులకు కూడా ఇప్పటికే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు . పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఆహ్వానపత్రికలను ఆలయ ట్రస్ట్ సీనియర్ ప్రతినిధి వారిద్దరికీ అందజేశారు. ఆలయ ట్రస్ట్ ఆహ్వాన జాబితాలో ఉన్నవారిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్ మరియు విరాట్ కోహ్లీ , బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ మరియు బిలియనీర్ పారిశ్రామికవేత్తలు ముఖేష్ అంబానీ మరియు గౌతమ్ అదానీ ఉన్నారు. సినీనటులు రజనీకాంత్, చిరంజీవి వంటి వారిని కూడా ఆహ్వానించారు.



దేశవ్యాప్తంగా దాదాపు 4,000 మంది ప్రముఖులు, విదేశాల నుంచి 50 మంది అతిథులను ఈ మెగా ఈవెంట్‌కు హాజరు కావాల్సిందిగా ఆలయ ట్రస్ట్ ఆహ్వానించింది. విదేశాల నుంచి ఆహ్వానితులైన ఆహ్వానితులు చేతితో కూడా ఆహ్వాన కార్డులను స్వీకరిస్తారని ట్రస్ట్‌లోని ఒక ఉన్నత వర్గాలు తెలిపాయి. రామజన్మభూమి–బాబ్రీ మసీదు కేసులో న్యాయవాది ఇక్బాల్ అన్సారీకి కూడా జనవరి 5న వేడుకకు ఆహ్వానం అందింది. అయోధ్యలోని రామ్‌పథ్ సమీపంలోని కోటియా పంజితోలాలోని ఆయన ఇంట్లో ట్రస్టు ప్రతినిధి ఆయనకు కార్డును అందజేశారు. ప్రముఖ టీవీ సీరియల్ 'రామాయణం'లో శ్రీరాముడు మరియు సీతాదేవి పాత్రలను పోషించిన నటులు అరుణ్ గోవిల్ మరియు దీపికా చిక్లియా కూడా వేడుకకు ఆహ్వానించారు. రామాలయ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన 50 మంది కరసేవకుల కుటుంబ సభ్యులను కూడా ఆహ్వానించినట్లు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో తెలిపారు.







# సంక్రాంతి సందడి...

ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సందడి అప్పుడే కనిపిస్తోంది. పండుగకు సమయం ఇంకా ఉండగానే అప్పుడే చాలాచోట్ల సందడి కనిపిస్తోంది. పండుగ నేపథ్యంలో పందెంకోళ్లు బరిలోకి దూకేందుకు పరుగు ప్రాక్టీస్ చేస్తున్నాయి. కత్తి కట్టేందుకు కాలు దువ్వుతున్నాయి. యుద్ధానికి సిద్ధమంటూ కూతలు పెడుతున్నాయి. సంక్రాంతి బరులపై పందెంరాయుళ్ల ముచ్చట్లు మొదలయ్యాయి. ఏ రంగుపై ఏ రంగు కోడిని వదలాలి, ఏది గెలుస్తుంది ఏది ఓడిపోతుందనే చర్చలు సాగుతున్నాయి. నిపుణుల పర్యవేక్షణలో కోళ్లను పందేలకు సిద్ధం చేస్తున్నారు. పందేలకు తీసుకెళ్లే కోళ్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సంక్రాంతి సంబరాల ముచ్చట్లే వినబడుతున్నాయి. ఇదిలా ఉండగా పండుగ సమీపించటంతో గత పది నెలలుగా తవుడు ముద్దలు, ఒడ్డును ఆహారంగా అందించిన పెంపకందారులు పందెం కోళ్లు మరింత బలంగా తయారయ్యేందుకు జీడిపప్పు, కీమా, బాదంపప్పు, పిస్తా వంటి ఖరీదైన ఆహారాన్ని అందిస్తూ కోళ్ల ఆలనాపాలనా దగ్గరుండి



చూసుకుంటున్నారు. పండుగకు పది రోజుల ముందుగానే నిర్వాహకులు బరులు సిద్ధం చేసుకోగా బోగి ముందు రోజు వరకు అనుమతులు ఇచ్చేది లేదంటూ పోలీసుల పట్టుబట్టారు. బరులకు పోలీసులు పర్మిషన్ ఇస్తారా లేదా అనే సందిగ్ధంలో పందెంరాయుళ్లు కొట్టుమిట్టాడారు. బోగి రోజు ఉదయం పందేలకు పచ్చజెండా ఊపేయటంతో ఒక్కసారిగా బరుల వైపు పరుగులు పెట్టారు. ఎప్పటి మాదిరిగానే ఈ ఏటా కోడి పందేలు షురూ అంటూ పందెంరాయుళ్లు చెప్పుకోవటంతో పాటు భారీ బెట్టింగ్‌లతో పందేలు కుదుర్చుకుంటున్నారు. జిల్లాలోని పలు బరుల్లో నిర్వాహకులు జోళ్ల పందేలు పేరుతో ఆకర్షణీయమైన బహుమతులు (ఆక్టివా, యాక్సెస్, బుల్లెట్) పెడుతుండటంతో పందెంరాయుళ్లు వాటిని గెలుచుకునేందుకు పందెంకోళ్లకు ప్రత్యేకమైన ఆహారాన్ని అందిస్తున్నారు.

# శక్తివంతమైన భారత్‌ను నిర్మించడంలో జిటిఏ తోడ్పాటునందించాలి

**- జిటిఏ వేడుకల్లో బండి సంజయ్**




ఎన్నారైల ఆధ్వర్యంలో జీటీఏ తొలి వార్షికోత్సవం వేడుకలు హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ప్రవాస తెలంగాణ వాసులతో కలిపి ఏర్పాటుచేసిన గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఫోరం ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి సంజయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రవాస తెలంగాణ వాసులతో కలిపి ఏర్పాటుచేసిన గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఫోరం ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి నాయకుడు, బండి సంజయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ శక్తివంతమైన భారత్‌ను నిర్మించడంలో జిటిఏ భాగస్వామం కావాలని కోరారు. వివిధ దేశాల్లోని తెలంగాణ వారందరిని ఒక్కచోటకు చేర్చుతున్న జిటిఎను ఆయన అభినందించారు. తనతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, ఎంతోమంది ఎన్నారైలు డబ్బు లేకపోయినా కష్టపడి పైకి వచ్చిన వాళ్లేనన్నారు. ఎక్కడో విదేశాల్లో ఉంటూ భారత్ అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎన్నారైల సేవలు మరువలేనివన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఇతర దేశాల్లో చాటుతుంది తామేనని జీటీఏ ఫౌండర్, ఇండియా ఛైర్మన్ మల్లారెడ్డి తెలిపారు. ఎన్నారై తలుచుకుంటే.. ఒక రాజకీయ నాయకుల కంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపించగలడని ఆయన చెప్పారు. ఎన్నారైలు అంటే సంవత్సరానికి ఒకసారి వచ్చి కుటుంబాన్ని కలిసే వాళ్లు మాత్రమే కాదని జీటీఏ నిరూపించిందని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు. ఎన్నారైలు తలుచుకుంటే దేన్నైనా సాధించి చూపిస్తారని, వాళ్లను తక్కువ అంచనా వేయొద్దని తెలిపారు.

ఇక ఈ కార్యక్రమంలో భారత్‌కు చెందిన 150 మంది బోర్డు సభ్యులు హాజరయ్యారు. వీరిలో గ్రేట్ అండ్ మీట్ కార్యక్రమం చైర్మన్ మల్లా రెడ్డి, జీటీఏ అడ్వైజర్ ఛైర్ రవీందర్ రెడ్డి, గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్ అండ్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యోయో మీడియా సీఈవో నవీన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు బండిసంజయ్, యశశ్విని, పాయల్ శంకర్, రాకేష్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి సహా పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఎన్నారైలు గ్రేట్ అండ్ మీట్‌లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి స్పాన్సర్లకు జీటీఏ ఫౌండర్, ఇండియా ఛైర్మన్ మల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఘనంగా టిడిఎఫ్ ప్రవాసీదివస్




తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టిడిఎఫ్) 7వ 'ప్రవాసీ తెలంగాణ దివాస్' కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న టిడిఎఫ్ బృందాన్ని అభినందించారు. ఎన్నారై పాలసీ గురించి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వంలో స్వేచ్ఛగా బతికే అవకాశం కలిగిందన్న కోదండరాం.. ఎన్ఆర్ఐ పాలసీపై ముందడుగు వేయాలని కోరారు. అనంతరం మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి టిడిఎఫ్ వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అయన కొనియాడారు. అనేక కార్యక్రమాల్లో తాను కూడా పాలుపంచుకున్నట్టు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా, తెలంగాణ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టీడీఎఫ్) అధ్యక్షుడు దివేష్ అనిరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలకు అవసరమైన విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగ సేవలను అందించడానికి టీడీఎఫ్ ప్రతి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని, తమది లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ అని చెప్పారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో టిడిఎఫ్ పాత్ర విస్మరించలేనిదన్నారు. ఉద్యమ సమయంలో టీడీఎఫ్‌ని ఏర్పాటు చేసి, కీలకంగా పని చేశారని కొనియాడారు. మరికొందరు ఉద్యమంలో భాగస్వాముల య్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు.

టిడిఎఫ్ పూర్వ అధ్యక్షురాలు కవిత చల్లా మాట్లాడుతూ.. దేశంకాని దేశంలో ఉంటున్నా కూడా నిరంతరం తెలంగాణ గుండె చప్పుడు వింటూ పుట్టిన గడ్డ కోసం టిడిఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మేము కొత్త సంవత్సరం ప్రారంభించిన వనిత చేయూత ప్రాజెక్టు కింద మగ్గం, కుట్టు మిషన్లు అందించి శిక్షణ ఇస్తూ మహిళల ఉపాధికి సహాయపడుతున్నాంమని, ఏ ప్రభుత్వం ఉన్నా కూడా తెలంగాణ అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో నేచురల్ ఫార్మింగ్, ఆరోగ్య సంరక్షణ, విద్య, కళలు, సంస్కృతి మరియు నీటి వనరుల వినియోగం వంటి అన్ని రంగాలతో టిడిఎఫ్ ప్రాజెక్టులను రూపొందించి అమలు చేస్తామని కవిత చల్లా తెలిపారు. టిడిఎఫ్ బోర్డు సభ్యులు ఆన్‌లైన్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పాల్గొన్నారు. బోర్డు సభ్యులతోపాటు ఛైర్మన్ వెంకట్ మారం, రాజ్ గడ్డం–కార్యదర్శి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీనివాస్ మణికొండ, డా.గోపాల్ రెడ్డి, రామ్ కాకులవరం, వినోయ్ మేరెడ్డి, ప్రీతి జొన్నలగడ పాల్గొన్నారు.

# తెలంగాణలో టిటిఎ సేవలు జయప్రదం



**తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ తెలంగాణలో సేవాడేస్ పేరుతో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. హైదరాబాద్, నిజామాబాద్, నల్లగొండ,నాగర్ కర్నూలు, టి హబ్, అచ్చంపేట లాంటి పలు చోట్ల సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. వైద్యసేవలు, సదస్సులు, కార్యక్రమాలు, జాబ్ మేళా వంటి కార్యక్రమాలను చేసింది.**

తెలంగాణలో టిటిఎ సేవాడేస్‌లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా తుమ్మంపేటలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. టిటిఎ నాయకులు సైదులు స్వగ్రామంలో ప్రభుత్వ స్కూల్ కు సంబంధించి స్టేజ్ నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలకు అందించడం జరిగింది.

నిజామాబాద్ జిల్లాలో టిటిఎ సేవాడేస్ కార్యక్రమాల్లో భాగంగా స్కూల్ పిల్లలకు అవసరమైన సామాగ్రిని అందించే కార్యక్రమం గడ్డం వెంకట రెడ్డి అధ్వర్యంలో జరిగింది. 'బడిరా ఇది బడిరా చదువులమ్మ గుడిరా" అంటూ స్థానిక కళాకారుడు గంగాధర్ ఆలపించిన గీతం ఆకట్టుకుంది. టిటిఎ బృందం గ్రామంలోకి రాగానే గ్రామస్థులు శాలువాలతో సన్మానించి బోకెలతో స్వాగతం పలికారు. టిటిఎ నాయకులు మోహన్ రెడ్డి పటోళ్ల మాట్లాడుతూ సహాయం చేయడం వెంకట్ గడ్డంకు ఉన్న ఒక మంచి అలవాటు అని తెలిపారు. టిటిఎ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. టిటిఎకు మహిళా నాయకత్వం గర్వకారణం అని తెలిపారు. అధ్యక్షులు వంశీ రెడ్డి గారు మాట్లాడుతూ గడ్డం వెంకట్ రెడ్డి ముత్తుకుంటకు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం



కలిగించిందని తెలిపారు.

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ టీటీఏ సేవా డేస్ కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన 5కె రన్ గ్రాండ్ సక్సెస్ అయింది. ఆరోగ్యానికి



పెద్ద పీట వేస్తూ 'రన్ ఫర్ హెల్త్ అంటూ' టీటీఏ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని, ప్రసంగించారు. 5కె రన్ కార్యక్రమాన్ని టీటీఏ టీమ్‌తో కలిసి ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి రెండేళ్ల ఒకసారి చేసే టీటీఏ సేవా కార్యక్రమం.. ఇక నుంచి ప్రతి సంవత్సరం చేస్తామని సంస్థ ప్రెసిడెంట్ ఎలెక్ట్ నవీన్ మలిపెద్ది పేర్కొన్నారు. టీటీఏ సేవాభావం కలిగిన సంస్థ అని మాతృభూమికి సేవచేయాలనే ఆలోచన తో కదిలిన టీటీఏ సుదీర్ఘకాలం కొనసాగాలన్నారు సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవటం పట్ల



టీటీఏ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

సేవాడేస్ కార్యక్రమాల్లో భాగంగా నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో ఆలయ నిర్మాణానికి టిటిఎ నాయకులు సహకారం అందించి ప్రారంభించారు. గణేశ్ మాధవ్, వీరమన్ (గని) ఆధ్వర్యంలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. అలాగే గ్రామంలోని పేదలకు దుప్పట్లను కూడా టిటిఎ నాయకులు పంపిణీ చేశారు. టీటీఏ ఎథిక్స్ కమిటీ డైరెక్టర్ గణేష్ వీరమనేని స్వగ్రామం నల్గొండ జిల్లా, పెండ్లిపాకల గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో టీటీఏ సభ్యులు పాల్గొన్నారు.

తదనంతరం బ్లాంకెట్ ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వంశీ రెడ్డి కంచరకుంట్ల మాట్లాడుతూ.. సేవా డేస్ కో.ఆర్డినేటర్ సురేష్ గారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తనను ఆశీర్వదించింది అని తెలిపారు.

తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన సేవాడేస్ కార్యక్రమాల్లో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని ప్రసంగించారు. టిటిఎ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి మాట్లాడుతూ టిటిఎ చేస్తున్న సేవలను, జాబ్ మేళాను వివరించారు.. ఇలాంటి అనేక




కంపెనీలతో మళ్లీ మళ్లీ వరంగల్‌లో జాబ్ మేళాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నవీన్ మలిపెద్ది ప్రసిడెంట్ ఎలెక్ట్ మాట్లాడుతూ ద్వితీయ శ్రేణి నగరాలకు సాఫ్ట్ వేర్ కంపెనీలను తీసుకు రావడంలో వంశీ రెడ్డి చూపిన ప్రతిభను కొనియాడారు. సేవా డేస్ కో ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాను మంచి స్పందన రావడం సంతోషమన్నారు. జనరల్ సెక్రటరీ కవిత రెడ్డి మాట్లాడుతూ నూతనం గా ఎన్నికైన శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి,నాగరాజు గారికి శుభాకాంక్షలు తెలిపారు.. జ్యోతి రెడ్డి టిటిఎ మహిళా నాయకురాలు హెల్త్ అండ్ వెల్ నేస్ అడ్వైసర్ మాట్లాడుతూ ఒక్క ఫోన్ కాల్ తో కార్యక్రమం కు విచ్చేసిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తెలంగాణలో నిర్వహిస్తున్న సేవాడేస్ లో భాగంగా హైదరాబాద్‌లోని టీ హబ్ లో సెమినార్ నిర్వహించింది. ఈ సెమినార్‌లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ రెక్టర్ రమాదేవి హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ రమేష్ లోకనాధన్ పాల్గొని ప్రసంగించారు.

వికారాబాద్ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్స్ పంపిణీ చేశారు. పరిగి మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ బిల్డింగ్‌ను రినోవేషన్ చేశారు.

సేవాడేస్ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా సురేష్ రెడ్డి వెంకన్నగారి, ఇండియా కోఆర్డినేటర్ గా డా. డి ద్వారకనాథ రెడ్డి, కో కో ఆర్డినేటర్ గా దుర్గా ప్రసాద్ సెలోజ్, ఫౌండేషన్ సర్వీస్ చైర్ గా సంతోష్ గంటారం, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కునారపు, హెల్త్ అండ్ వెల్నెస్ అడ్వయిజర్ జ్యోతిరెడ్డి దూదిపాల, నర్సింహా పెరుక కమ్యూనిటీ సర్వీసెస్ చైర్ గా, ప్రెసిడెంట్ గా వంశిరెడ్డి కంచరకుంట్ల మరియు ప్రెసిడెంట్ ఎలెక్ట్ నవీన్ రెడ్డి మలిపెద్ది, కార్యదర్శిగా కవితారెడ్డి



# పిట్స్‌బర్గ్‌లో వైకుంఠ ఏకాదశి వేడుకలు

పెన్సిల్వేనియా రాష్ట్రం పిట్స్‌బర్గ్‌లో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్ర పఠనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఇక ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని పునీతులౌతున్నారు. ఈ సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణతో దేవస్థాన ప్రాంగణం ప్రతిధ్వనించింది. వైకుంఠ ఏకాదశి విశిష్టత గురించి అర్చక స్వాములు వివరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అఖండ పారాయణం, అష్టోత్తర శతనామ అర్చనలు, శ్రీ వైకుంఠ గద్యం, అష్టాక్షరీ మహామంత్ర జపాలు నిర్వహించినట్లు వివరించారు. తిరుపతి వెళ్లలేని భక్తులు అమెరికాలో తొలి దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన పిట్స్‌బర్గ్‌లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని శ్రీవారి కృపకు పాత్రులు అవుతున్నారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లోకం సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలు, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించినట్లు అర్చక స్వాములు వివరించారు. ఇక భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గత 48 సంవత్సరాలుగా ఆలయంలో వేడుకలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం సభ్యులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి వేడుకలు దిగ్విజయంగా కొనసాగటం పట్ల నిర్వాహకులతో పాటు భక్తులు తమ ఆనందం వ్యక్తం చేశారు.



# దుబాయ్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

దుబాయ్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు జరిగాయి. యూఏఈలో బ్రదర్ సామ్యూల్ రత్నం నీలా ఆధ్వర్యంలో దేరా క్రీక్ ధోవ్ క్రూయిజ్‌లో క్రిస్మస్ సంబరాలను క్రైస్తవులు, ఇతర మతస్థులు, వారి కుటుంబాలతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా క్రైస్తవ సంఘాల క్వయర్‌తో కలిసి అందరూ పాటలు, ప్రార్థనలతో అలరించారు. బ్రదర్ అరవింద్ వుడ్స్-సాక్సోఫోన్, యేసు,మేరి జ్యోతి బృందం వారు క్రిస్మస్ కేరల్స్‌తో కచేరితో అలరించారు. ఈ కార్యక్రమంలో దుబాయ్‌లోని వివిధ సంఘాల పాస్టర్స్, సంఘ పెద్దలతో పాటు పాస్టర్లు జాన్ ప్రసాద్, జైకుమార్ రబ్బి తదితరులు హాజరయ్యారు.

# సింగపూర్‌లో అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం




సింగపూర్ జలాన్ పాపన్‌లోని టెరుసన్ రిక్రియేషన్ సెంటర్‌లో అంతర్జాతీయ వలసదారుల దినోత్సవాన్ని (డిసెంబర్ 18) ఆ దేశ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ సాంస్కృతిక కళాసారథి-సింగపూర్, తెలంగాణ కల్చరల్ సొసైటీ సంయుక్తంగా పాల్గొన్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో వందలాది కార్మిక సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సోదరుల కోసం ప్రత్యేకంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించి 25 మంది విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్, ప్రధాన కార్యనిర్వాహక సభ్యులు సుధాకర్ జొన్నాదుల, శ్రీధర్ భరద్వాజ్, రామాంజనేయులు చామిరాజు, తెలంగాణ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు గడప రమేష్, ప్రధాన కార్యనిర్వాహక సభ్యులు మామిడాల ప్రవీణ్, పేరుకు శివరామ్ ప్రసాద్, విజయ మోహన్ వెంగళ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన శ్రీ సాంస్కృతిక కళాసారథి, తెలంగాణ కల్చరల్ సొసైటీ సంస్థలను సింగపూర్ ప్రభుత్వ మానవ వనరులశాఖ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ (WETA) క్రిస్మస్ టాయ్ మరియు బ్లాంకెట్ డ్రైవ్ & డిస్ట్రిబ్యూషన్!



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కాలిఫోర్నియా, టెక్సాస్ రాష్ట్రాల్లో విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ వేటా ఆధ్వర్యంలో టాయ్స్ మరియు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. కాలిఫోర్నియాలో శాక్రమెంటోలోని షెల్టర్ హోంలో ఉన్న స్త్రీలు, పిల్లలకు ఈ బొమ్మలు, బ్లాంకెట్స్‌ను అందజేశారు. అలాగే టెక్సాస్ స్టేట్‌లోని డల్లాస్ నగరంలో గుడ్ షెపర్డ్ షెల్టర్ హోంలో కూడా బహుమతులు అందించారు.

ఈ సందర్భంగా వేటా ఫౌండర్ ప్రెసిడెంట్ ఝాన్సీ, ప్రెసిడెంట్ శైలజ కల్లూరి మాట్లాడుతూ.. క్రిస్మస్ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో షెల్టర్ హోమ్స్‌లో ఉన్న స్త్రీలు, పిల్లలకు దుస్తులు, బొమ్మలు అందిస్తున్నట్లు చెప్పారు. క్రిస్మస్ సందర్భంగా పిల్లల ముఖాల్లో సంతోషం, ఆనందం చూడడం సంతృప్తికరంగా ఉందని వారు పేర్కొన్నారు. కాలిఫోర్నియాలో జరిగిన కార్యక్రమంలో WETA టీం సభ్యులు రత్నమాల, విశ్వ , పూజ , రేఖ, హైమ , అనురాధ , జ్యోతి, చందన సుధా, సునీత పాల్గొన్నారు. అదేవిధంగా డల్లాస్ నగరంలో జరిగిన కార్యక్రమంలో టీం సభ్యులు స్మృతి, ప్రతిమ, ప్రశాంతి మరియు చిన్నారులు సుదీప, సంహిత తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఆటా వేడుకలు విజయవంతం




**అమెరికా తెలుగు సంఘం (ఆటా) తెలుగు రాష్ట్రాల్లో ఆటా వేడుకలు పేరుతో సేవా కార్యక్రమాలను ఆటా నిర్వహించింది. డిసెంబర్ 10వ తేదీ నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వేడుకల్లో భాగంగా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించడం, ఆంధ్ర యునివర్సిటీలో బిజినెస్ సెమినార్, హైదరాబాద్ తెలుగు వర్సిటీలో సాహితీ కార్యక్రమాలు, బాసర ట్రిపుల్ ఐటీలో విద్యా కార్యక్రమాలు, టీహబ్‌ల సీఐఐ సంయుక్త ఆధ్వర్యంలో వ్యాపార సమావేశం, తిరుపతిలో సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్‌లో గ్రాండ్ ఫైనల్ నిర్వహించారు. పలువురు ప్రముఖులకు ఆటా అవార్డులను అందించి సత్కరించారు. ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేనితోపాటు ఇతర ఆటా నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆటా వేడుకల చైర్ జయంత్ చల్లా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.**

వైజాగ్‌లో జరిగిన ఆటా బిజినెస్ సెమినార్‌లో పలువురు ఆటా నాయకులు, బిజినెస్ ప్రముఖులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్, ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంగణంలోఆంధ్రా యూనివర్సిటీ, చాంబర్ ఆఫ్ కామర్స్ లు ఆటాతో కలిసి సంయుక్తంగా బిజినెస్ సెమినార్‌ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరై మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీలు ప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. అలాగే ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుండి ప్రెసిడెంట్ భాస్కర్ రావు పొట్లూరి, మాజీ ప్రెసిడెంట్ సాంబశివరావు, లీ ఫార్మా ఎండీ లీలా రాణి తదితరులు పాల్గొని ఫుడ్ ప్రాసెసింగ్, పోర్ట్ బేస్డ్ ఎకానమీ, ఫార్మాస్యూటికల్ మరియు మహిళా సాధికారత వంటి అంశాల గురించి చర్చించారు. ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా మాట్లాడుతూ.... ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని, ఆటా వేడుకల చైర్ జయంత్ చల్లా, ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ హాజరై మాట్లాడారు. ఆటా ఆధ్వర్యంలో స్టార్టప్ పిచ్ పోటీలను టి-హబ్‌లో నిర్వహించగా, 8 కంపెనీలు పాల్గొనగా, టాప్ 3 కంపెనీలకు అవార్డులు, నగదు బహుమతులు అందించారు. అమెరికా తెలుగు సంఘం (ఆటా), కాంటినెంటల్ హాస్పిటల్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఆటా హెల్త్ సెమినార్ కు మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ గవర్నమెంట్ అంబాసిడర్ డా. చింతపల్లి రాజశేఖర్



(ఐఎఫ్ఎస్) మాట్లాడుతూ అమెరికాలో తెలుగువారికోసం పోరాడుతున్న సంస్థగా ఆటా మొదటి స్థానంలో నిలుస్తుంది అని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా, మహబూబ్ నగర్ రూరల్ మండలం, కోట కదిర ప్రాథమిక పాఠశాలలో అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) ఆధ్వర్యంలో స్కూల్ కి జిరాక్స్ మిషన్, పిల్లలకు బ్యాగులు అందచేశారు. ఈనెల 10 నుండి 30 వరకు జరిగిన ఆట సేవ కార్యక్రమాల్లో భాగంగా కోట కదిర గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడ్డ ఆటా సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి అల సహకారంతో పిల్లలకు 50 వేల రూపాయలు విలువచేసే బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయుల కోరిక మేరకు జిరాక్స్ మిషన్ అందించారు.

ఈ సందర్భంగా ఆటా సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి అల మాట్లాడుతూ... ఎంత ఎదిగినా... ఎదగడానికి కారణమైన ఊరిని మరచిపోకూడదు అన్నారు. నన్ను ఇంత వాడిని చేసిన ఈ గ్రామానికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు. ఇక్కడి విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంలో హెడ్మాస్టర్ హరినాథ్ మాట్లాడుతూ.... మనిషి ఎంత గొప్పగా ఎదిగిన తాను పుట్టిన గ్రామాన్ని మర్చిపోకుండా స్కూలు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు, ఆలాగే విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా తెలుగు సంఘం (ఆటా) తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన ఆటా వేడుకల్లో భాగంగా చివరిరోజున గ్రాండ్ ఫైనల్ వేడుకలను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,



రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి హరీశ్ రావు, భాజపా నేత లక్ష్మణ్, అతిథులుగా ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీనటుడు రాజేంద్రప్రసాద్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆటా సేవలు ప్రశంసనీయమని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని, ఎన్నారైలు తమవంతుగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించి రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలన్నారు. తెలుగు వాళ్ళు ఎక్కడ వున్నా మన ప్రాంతాన్ని మరచిపోవద్దని అంటూ, 20 రోజులుగా ఆటా సేవలు చూస్తూ వచ్చానని, అందరూ తమ తమ ప్రాంతాల్లో మంచి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, ఆటా వాళ్ళు వారి సేవ కార్యక్రమాలను నల్లమల ప్రాంతాలకు కూడా తీసుకువెళ్ళారు. అంత దూరం వెళ్ళారు అంటే వాళ్లకు మన ప్రాంతం మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. వారికి నా అభినందనలు ధన్యవాదాలు. 33 ఏళ్లుగా ఆటా సంస్థ తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి సేవ చేయడం ఒక ఎత్తు, ప్రజా సంక్షేమానికి పాటుపడడం మరో ఎత్తు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు తదితరులు కూడా వారి సందేశాన్ని వినిపించారు.








## న్యూజెర్సీలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

అమెరికాలోని న్యూజెర్సీలో హిందువులు అత్యంత పవిత్రంగా ఆచరించే వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. న్యూజెర్సీలోని సాయిదత్తపీఠం శ్రీశివ విష్ణు దేవాలయం వేడుకలకు వేదికైంది. స్థానిక ఎన్నారై భక్తులు హరి నామాన్ని స్మరించుకుంటూ ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను సాయిదత్త పీఠం నిర్వాహకులు రఘుశర్మ శంకర మంచి భక్తులకు వివరించారు. పురాణాల ప్రకారం విష్ణుమూర్తి గరుడ వాహనంపై ముల్లోకాల నుంచి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగు పెట్టి భక్తులందరికీ దర్శనమిస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని ఆయన తెలిపారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అయోధ్య రామయ్య ఆలయం ప్రారంభం టైమ్ స్క్వేర్ లో ప్రత్యక్ష ప్రసారం

అయోధ్యలో రామమందిరం నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నది. ఈ నెల 22న అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగనున్నది. ప్రధాని నరేంద్ర మోదీ శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన చేయనుండగా, దేశ విదేశాల నుంచి ప్రముఖులు హాజరుకానున్నారు. అయితే, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని యావత్ భారతదేశంతో పాటు విదేశాల్లోనూ ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రసిద్ధ టైమ్ స్క్వేర్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం చేయనుండడం విశేషం. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు ఈ వేడుకను వివిధ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాల్లోనూ ప్రసారం చేయనున్నారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు. వేడుకకు సంబంధించిన సన్నాహాలను ప్రధాని మోదీ నిశితంగా పరిశీలిస్తుండగా, ఈ సందర్భంగా అనుసరించాల్సిన ఆచారాలు, నియమాలపై సవివరంగా తెలుసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# జెట్టివారిపల్లిలో నాట్స్ ఉచిత వైద్య శిబిరాలు

## 450 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు




జెట్టివారిపల్లి : అమెరికాలో తెలుగుజాతికి అండగా నిలుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తెలుగునాట కూడా తన సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే అన్నమయ్య జిల్లా జెట్టివారిపల్లిలో నాట్స్ ఉచిత నేత్ర, కాన్సర్ వైద్య, రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేసింది. నాట్స్ ప్రోగ్రామ్స్ ఉపాధ్యక్షుడు హరినాథ్ బుంగటావుల అమ్మ చెంచమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటైన ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 450 మంది అర్హులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. జెట్టివారిపల్లి గ్రామంలో అర్హులందరికీ మామోగ్రఫీ, ప్యాప్ స్మియర్, ఓరల్ పరీక్షలు, బి. ఎం. ఐ., ఛాతి ఎక్సరే, ర్యాండం బ్లడ్ షుగర్, బీపీ, కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. 126 మందికి కంటి అద్దాలు, 44 మందికి క్యాటరాక్టు సర్జరీస్ సూచించారు. ఇదంతా గౌతమి నేత్రాలయము, నాట్స్ సహకారంతో ఉచితంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలకు వచ్చిన వారందరికీ ఉచిత మందులు పంపిణి చేయడంతో పాటు సుమారు 500 మందికి భోజనాలు కూడా ఏర్పాటు చేసి నాట్స్ తన సేవా భావాన్ని చాటింది.

జెట్టివారిపల్లి గ్రామంలో జనార్ధన్ కస్తూరి, లోకేష్ కట్టా, ఇప్పటికే 102 సార్లు రక్తదానం చేసి రికార్డుకి ఎక్కిన చిట్వేలికి చెందిన డాక్టర్ వేణుగోపాల్‌తో పాటు శ్రీధర్ అప్పసాని, సురేష్ బొందుగుల, గౌతమి నేత్రాలయానికి చెందిన డాక్టర్ వాద్రేవు రాజు, గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ నిర్వహకులు చిన్నబాబు సుంకవల్లి, విజయశ్రీ రక్తనిధి కేంద్రం, నల్లేపల్లి హరికృష్ణ , దేవయ్య బుంగటావుల, పాపయ్య మాచిన, విశ్వేశ్వర బుంగటావుల, చందు తుంగ, హరనాథ్ నాయునిపాటి, నాట్స్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. చిట్వేలి ఉన్నత పాఠశాల ఎన్ సి సి కమాండెంట్ పసుపుల రాజశేఖర్ నేతృత్వంలో ఎన్ సి సి క్యాడేట్లు వాలంటరీ సేవలను అందించారు.

హరినాథ్ బుంగటావుల చక్కటి సమన్వయంతో వ్యవహరించడంతో ఈ ఉచిత నేత్ర, కాన్సర్ వైద్య, రక్త దాన శిబిరాలను నాట్స్ దిగ్విజయంగా నిర్వహించి స్థానికుల ప్రశంసలు పొందింది. అర్హులందరికీ నాట్స్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు, మండల టిడిపి నాయుకులు కట్టా గుండయ్య, నాగరిపడు సర్పంచ్ కస్తూరి రవీంద్ర, భాస్కర్ బుంగటావుల, నియోజకవర్గ టిడిపి నాయకురాలు దుద్యాల అనిత దీప్తి, న్యావాది మరియు టిడిపి లీగల్ సెల్ నాయకుడు కె. జె. పి. రెడ్డయ్య, న్యావాది న్యాయని బాలాజీ, రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, పొల్లోపల్లి మాజీ ఎంపీటీసీ శివ, ఓబులవారిపల్లె మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రాజు, మాజీ జడ్పీటీసీ నాయుడు రమణయ్య, డాక్టర్ చంద్రశేఖర్, జనసేన చిట్వేల్ మండలం అధ్యక్షులు మాదాసు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకునేందుకు నాట్స్ ప్రోగ్రామ్స్ ఉపాధ్యక్షులు హరినాథ్ బుంగటావుల చేసిన కృషిని నాట్స్ చైర్ విమెన్ అరుణ గంటి ప్రశంసించారు. భాషే రమ్యం.. సేవే గమ్యం అనే నినాదాన్ని చేతల్లో చూపించిన హరినాథ్ బుంగటావులను నాట్స్ అధ్యక్షుడు బాపయ్య చౌదరి(బాపు)నూతి అభినందించారు.

# TTA మెగా కన్వెన్షన్ 24 - 26 May, 2024, Seattle కు ప్రముఖులను ఆహ్వానిచింది టిటిఎ టీమ్












ATA కన్వెన్షన్ అండ్ యూత్ కాన్ఫరెన్స్ 7-9 జూన్ 2024, జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంట్రల్,అట్లాంటా , జార్జియా, USA. కు దేశంలోని ప్రముఖులతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని సినిమా, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాల్లోని ప్రముఖులను ఆటా టీమ్ ఆహ్వానించింది

# రికార్డ్‌స్థాయిలో అమ్ముడుపోయిన ఇళ్లు



ఇండియా రియల్ ఎస్టేట్ - రెసిడెన్షియల్, ఆఫీస్ మార్కెట్ రిపోర్ట్ ప్రకారం 2023లో హైదరాబాద్‌లో చరిత్రాత్మక గరిష్ట స్థాయిలో 32,880 హౌసింగ్ యూనిట్లు అమ్ముడు-పోయాయి. ఇవి అంతకుముందు ఏడాది కంటే 6 శాతం పెరిగాయి. ఇక హౌసింగ్ యూనిట్ల ప్రారంభంలోనూ కొత్త రికార్డును నెలకొల్పుతూ, నగరంలో రెసిడెన్షియల్ లాంచ్‌లు 2023లో 7 శాతం పెరిగి 46,985 యూనిట్లకు చేరుకున్నాయి. రియల్‌ఎస్టేట్‌లో హైదరాబాద్ సత్తా చాటింది. భాగ్యనగరంలో ఇళ్ల అమ్మకాలు ఆల్‌టైమ్ గరిష్టాన్ని నమోదు చేసినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదికలో వెల్లడైంది. ఆఫీస్ మార్కట్‌లోనూ హైదరాబాద్ గణనీయమైన పెరుగుదలను నమోదు చేసినట్లు నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జీసీసీలు) ముఖ్యంగా తమ ఐటీ, బ్యాక్-ఆఫీస్ కార్యకలాపాలను నగరానికి విస్తరించడంతో 2023లో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్‌లో వార్షిక లావాదేవీల్లో 32 శాతం పెరుగుదల నమోదైంది.

హౌసింగ్ యూనిట్ల ప్రారంభంలోనూ కొత్త రికార్డును నెలకొల్పుతూ, నగరంలో రెసిడెన్షియల్ లాంచ్‌లు 2023లో 7 శాతం పెరిగి 46,985 యూనిట్లకు చేరుకున్నాయి. గృహ కొనుగోలుదారులు జీవనశైలి అప్‌గ్రేడ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం, సౌకర్యాలు అధికంగా ఉండే కమ్యూనిటీలవైపు మొగ్గు చూపడం వంటివి ఈ పెరుగుదలకు కారణాలుగా నైట్‌ఫ్రాంక్ ఇండియా పేర్కొంది. ఇక ఇళ్ల బలమైన డిమాండ్-సరఫరా, ఖరీదైన ఇళ్లకు కొనుగోలుదారుల ప్రాధాన్యత పెరగడం వంటి కారణాలు ఇళ్ల ధరల్లోనూ గణనీయమైన పెరుగుదలకు దారితీశాయి. రూ.కోటికి మించి ఖరీదైన ఇళ్ల అమ్మకాలు ఐదేళ్లలో రెట్టింపయ్యాయి. 2018లో మొత్తం అమ్మకాల్లో ఇవి 21 శాతం ఉండగా 2023లో 49 శాతానికి పెరిగింది. 2022తో 11,632 యూనిట్లతో పోలిస్తే 2023లో 16,086 యూనిట్లకు పెరిగాయి. రూ.50 లక్షల లోపు విలువైన ఇళ్ల విక్రయాలు 2018లో 26 శాతం నుంచి 2023లో 11 శాతాకి సగానికి పైగా తగ్గింది. 2022లో 5,630 యూనిట్ల నుంచి 2023లో 3,674 యూనిట్లకు తగ్గిపోయాయి. రూ.50 లక్షల నుంచి రూ.కోటి లోపు ధర ఉన్న ఇళ్ల అమ్మకాలు 2018లో 52 శాతం నుంచి 2023లో 40 శాతానికి క్షీణించాయి. ఈ ధర విభాగంలో 2023లో దాదాపు 13,120 రెసిడెన్షియల్ యూనిట్లు అమ్ముడయ్యాయి. 2022లో 13,784 యూనిట్లతో



పోల్చితే 5 శాతం తగ్గాయి. కోకాపేటలో 39 శాతం పెరుగుదల ఉంది. 28 శాతం పెరుగుదలతో మణికొండ ఆ తర్వాత స్థానంలో ఉంది. ఇక ఆఫీస్ లీజింగ్ కార్యకలాపాలు 2023లో 52 శాతం, 4.1 మిలియన్ చదరపు అడుగులకు పెరిగాయి. నగరంలో 2022లో 6.7 మిలియన్ చదరపు అడుగుల మేర ఆఫీస్ లావాదేవీల జరగ్గా 2023 సంవత్సరంలో 8.8 మిలియన్ చదరపు అడుగుల ట్రాన్సాక్షన్లు నమోదు చేసింది. మరో వైపు నగరంలో 6.5 మిలియన్ చదరపు అడుగుల కొత్త ఆఫీస్‌ల సరఫరా నమోదైంది.

# సంక్రాంతి బరిలో 4...తమిళ చిత్రాలు వాయిదా

**టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఈ సంక్రాంతికి గతంలో ఎన్నడూ లేనివిధంగా సినిమాల మధ్య భారీ పోటీ నెలకొంది. 2024 సంక్రాంతి బరిలో ఐదు సినిమాలు మొదట్లో నిలవగా చివరకు రవితేజ నటించిన 'ఈగల్' సినిమాని సంక్రాంతి బరి నుంచి తప్పించారు. దాంతో ప్రస్తుతం సంక్రాంతికి గుంటూరు కారం, హనుమాన్, సైంధవ, నా సామిరంగ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. సంక్రాంతికి ఈ నాలుగు సినిమాలు తప్పితే ఎలాంటి డబ్బింగ్ సినిమాలు విడుదల కావడం లేదు. మొదట తమిళ సినిమాలు రెండు తెలుగునాట విడుదల కావాల్సి ఉన్నప్పటికీ థియేటర్ల సమస్య కారణంగా వాటిని వాయిదా వేశారు. దీంతో ఈ సంక్రాంతి బరిలో ఈ నాలుగు సినిమాలే ఉన్నాయి. వీటికి దాదాపు రూ.300 కోట్ల బిజినెస్ జరిగింది.**



ఇందులో 'గుంటూరు కారం' మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మహేష్ బాబు, శ్రీలీల, మీనాక్షి చౌదరి, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, రావు రమేష్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ ఫెస్టివల్ సీజన్ కి బిగ్గెస్ట్ మూవీ గా పేరు తెచ్చుకుంది. వరల్డ్ వైడ్ గా ఈ సినిమాని భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అయితే దాదాపు మొదటి రోజే అన్ని థియేటర్స్ లో విడుదలవుతుంది. సంక్రాంతి సీజన్ లో అందరి దృష్టి 'గుంటూరు కారం' పైనే ఉండడానికి కారణం మహేష్ పాపులారిటీ తో పాటు త్రివిక్రమ్ బ్రాండ్ కూడా ఓ రీజన్ అనే చెప్పాలి.



'హనుమాన్' గురించి చెప్పాలంటే, ఇది డివోషనల్ టచ్ తో కూడిన ఫాంటసీ మూవీ. సూపర్ హీరో కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమాలో తేజ సజ్జ, అమృత అయ్యర్, వినయ్ రాయ్, వరలక్ష్మి శరత్ కుమార్ లీడ్ రోల్స్ ప్లే చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేసిన ఈ ఫిలిం ప్రమోషనల్ కంటెంట్ తో నార్త్ ఇండియాలో భారీ పాపులారిటీ తెచ్చుకుంది. సినిమా కంటెంట్, విజువల్స్ ఆడియన్స్ ని మెప్పిస్తాయని మూవీ టీమ్ ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

వెంకటేష్ 'సైంధవ్' గురించి చెప్పాలంటే, యాక్షన్ అండ్ రివేంజ్ డ్రామాగా ఈ సినిమాని



తెరకెక్కించారు. తండ్రీ, కూతురు మధ్య బాండింగ్ ని ఎంతో ఎమోషనల్ గా చూపించబోతున్నారు. ఇక తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచింది. వెంకటేష్ తో పాటు సినిమాలో శ్రద్ధా శ్రీనాథ్, నవాజుద్దీన్ సిద్దిక్, ఆండ్రియా జెర్మియా మరియు ఆర్య ఇలా భారీ తారాగణం ఉన్నారు.

ఈ నాలుగు సినిమాలకే థియేటర్స్ దొరకడం కష్టమంటే ఇప్పుడు ఈ మధ్యలో ఓ తమిళ సినిమా కూడా వచ్చి చేరింది. నిజానికి ప్రతి ఏడాది తెలుగు సినిమాలతో పాటు ఒకటి, రెండు డబ్బింగ్ సినిమాలు కూడా రిలీజ్ అవుతూ ఉంటాయి. ఈసారి పొంగల్ బరిలో తమిళంలో నాలుగు సినిమాలు పోటీ పడుతున్నాయి. మామూలుగా తమిళ్ సినిమాలకు తెలుగులోనూ మంచి మార్కెట్ ఉంటుంది కాబట్టి డబ్బింగ్ చేసి తెలుగులో ఒకేసారి రిలీజ్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఈ సంక్రాంతికి ధనుష్ 'కెప్టెన్ మిల్లర్', శివకార్తికేయన్ 'అయలాన్' సినిమాలను తెలుగులో కూడా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేసుకున్నారు. కానీ సంక్రాంతికి తెలుగులో ఎక్కువ సినిమాలు రిలీజ్ అవుతున్నాయని ఉద్దేశంతో ధనుష్ పొంగల్ బరి నుంచి తప్పుకున్నాడు. ఇక శివ కార్తికేయదానికి



మాత్రం ఖచ్చితంగా జనవరి 12న తెలుగులో రిలీజ్ చేస్తారని అన్నారు ఈ సినిమా నైజాం, ఉత్తరాంధ్ర హక్కుల్ని నిర్మాత దిల్ రాజు కొనుగోలు చేయడంతో తెలుగు డబ్బింగ్ రిలీజ్ ఖచ్చితంగా ఉందని అందరు అనుకున్నారు. కానీ ఇప్పుడు ఈ సినిమాని కూడా వాయిదా వేసినట్లు దిల్ రాజు స్వయంగా చెప్పుకొచ్చారు. అందుకు కారణం సరిపడా థియేటర్స్ లేకపోవడమే అని తెలుస్తోంది. సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న ఈ రెండు సినిమాలను జనవరి 19 లేదా 26 న తెలుగులో రిలీజ్ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. కాగా తమిళంలో ఈ రెండు సినిమాల మధ్య పోటీ ఉండబోతోంది. తమిళనాట సంక్రాంతికే ఈ రెండు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. శివ కార్తికేయన్ 'అయలాన్' విషయానికి వస్తే.. రవికుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది. శరత్ కేల్కర్, ఈషా కొపికర్, భానుప్రియ, యోగిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఏలియన్ పాత్రకు హీరో సిద్ధార్థ వాయిస్ ఓవర్ అందించడం విశేషం. ఇక ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' యాక్షన్ థ్రిల్లర్ గా రాబోతోంది. అరుణ్ మాతేశ్వరన్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్, టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ కీలక పాత్రలు పోషించారు. ప్రియాంక అరుల్ మోహన్ నటించిన ఈ సినిమాకి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.

ASBL LOFT

# UNPARALLELED EXCELLENCE *with* EXTRAORDINARY AMENITIES






CRÈCHE

Facilities ensuring a wholesome childhood

BANQUET HALL

Luxurious living gets better with convenience





YOGA STUDIO

Plus various other fitness studios

CLUBHOUSE

Happiness spread across 55,000 sq. ft.



STARTING AT

₹ 1.76 Cr

080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


"WORK FROM HOME"
PERFECTED
ASBL LOFT
Co-working Spaces
Meeting Rooms
Networking Zone
#Future Ready Co-working Spaces
STARTING AT
₹1.76 Cr
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761